ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం

• భువనగిరి ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి

భువనగిరిటౌన్‌: భువనగిరి మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతానని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డుల లో సీసీరోడ్లు, డ్రెయినేజీలు ఇతర నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. మున్సిపాలిటీలో రూ. 60లక్షల నిధులతో పనులు చేపడుతున్నట్లు తెలిపారు. తాతానగర్ శ్మశాన వాటిక అభివృద్ధి చేస్తామన్నారు. బఫర్‌జోన్‌లో ఉన్న గోడలను తొలగించి వాటర్‌ట్యాంక్, వైకుంఠధామం లైటింగ్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఆర్ బీనగర్ మంచి నీటి ఇబ్బంది లేకుండా ప్రత్యేక చొరవ తీసుకుని తాగునీరు అందిస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, కమిషనర్ పి. రామాంజులరెడ్డి, నాయకులు తంగళ్లపల్లి రవికుమార్, పోత్నక్ ప్రమోద్‌కుమార్, కూర వెంకటేశం, శ్రీనివాస్, సలావుద్దీన్, మజహర్,బెండ శ్రీకాంత్, ఏజాజ్ ఉన్నారు.


భువనగిరి టౌన్ : సీసీరోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి ..

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటి సంరక్షణ బాధ్యతలు తీసుకోవాలని ఎమ్మెల్యే అనిల్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఆయన ఇంటింటికి మొక్కల పంపిణీలో పాల్గొని మాట్లాడారు. ఖాళీ స్థలాలు ఎక్కడ ఉన్న అక్కడ మొక్కలు నాటే విధంగా మున్సిపాలిటీ అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, కమిషనర్, కౌన్సిలర్లు ఉన్నారు.

మార్కెట్‌కు స్థలం కేటాయించాలని వినతి

భూదాన్‌పోచంపల్లి : పోచంపల్లిలో మార్కెట్ యార్డుకు స్థలం కేటాయించాలని కోరుతూ శనివారం పోచంపల్లి, జలాల్‌పురం గ్రామానికి చెందిన పలువురు రైతులు హైదరాబాద్‌లో ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిని కలిసి విన్నవించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. గతంలో పత్రికాలువ సమీపంలో ఎండోమెంట్ భూమిలో మార్కెట్ నిర్వహించామని, కాని లోతట్టు ప్రాంతం కావడంతో వర్షాలకు ధాన్యం కొట్టుకుపోవడంతో మార్కెట్‌ను పోలీస్‌స్టేషన్ సమీపంలో తరలించామన్నారు. అది రైతుల పట్టాభూమి కావడంతో సదరు రైతు భూమి చుట్టూ ఫెన్సింగ్ వేసుకొన్నారని, దీంతో ధాన్యం పోయడానికి స్థలం లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. జలాల్‌పురంలోని సర్వే నంబర్ 80లో గల ప్రభుత్వ భూమిని మార్కెట్ యార్డుకు స్థలం కేటాయించాలని కోరారు. కలిసిన వారిలో పాక మల్లేశ్, కొట్టం కరుణాకర్‌రెడ్డి, గోరంటి శ్రీనివాస్‌రెడ్డి, రైతులు దానయ్య, శ్రీనివాస్‌రెడ్డి, అంజయ్య, బాల్‌రెడ్డి, శ్రీను తదితరులు ఉన్నారు.

ఆలేరు ప్రాంతానికి గోదావరి జలాలు అందిస్తాం

• ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

రాజాపేట : ఆలేరు ప్రాంతానికి రాజాపేట మీదుగా గోదావరి జలాలు అందిస్తామని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. శనివారం సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలంలోని తపాసుపల్లి రిజర్వాయర్ ద్వారా రాజాపేట మండలంలోని బొందుగుల గ్రామానికి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా సంబంధిత ఐబీ అధికారులతో మాట్లాడి కాల్వల వివరాలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మహేందర్‌గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు సిలివేరు బాలరాజ్‌గౌడ్, విఠల్‌నాయక్, కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి పెంటయ్యగౌడ్, నాయకులు సత్యనారాయణ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.


గోదావరి జలాలు విడుదల చేస్తున్న ఎమ్మెల్యే ఐలయ్య, నాయకులు

రైతుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

• తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్

అడ్డగూడూరు : రైతుల అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆవరణంలో నిర్వహించిన సంఘం సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మండలం రైతాంగానికి బునాదిగాని కాల్వ పూర్తి చేసి సాగునీరు అందిస్తామన్నారు. బునాదిగాని కాల్వ పనులకు రూ.269కోట్లు మంజూరు చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరినట్లు తెలిపారు. బిక్కేరువాగుపై చెక్ డ్యాం నిర్మాణంతో బిక్కేరు ప్రాంతంలోని గ్రామాల్లో భూగర్భజలాలు పెరిగాయన్నారు. అదే విధంగా మూసీవాగుపై మరో ఐదు చెక్‌డ్యాంల నిర్మాణానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. త్వరలోనే అడ్డగూడూరు మండలంలో ఐటీఐ కాలేజీ ఏర్పాటు చేస్తామన్నారు. సమావేశంలో సింగిల్ విండో చైర్మన్ కొప్పుల నిరంజన్‌రెడ్డి, వైస్‌చైర్మన్ చెడే చంద్రయ్య, సంఘం డైరెక్టర్లు అశోక్ రెడ్డి, పోగుల నర్సిరెడ్డి, మానుపాటి భిక్షం, వేముల భిక్షం, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పోలేబోయిన లింగయ్యయాదవ్, ముస్కు భిక్షంరెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ చిత్తలూరి హనుమంతరావు, పాశం సత్యనారాయణ, జోజి, రవీందర్‌రావు, సోమనారాయణ, సీఈఓ వెంకటేశ్వర్లు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే మందుల సామేల్

లోక్ అదాలత్‌తో కక్షిదారులకు ప్రయోజనం


చౌటుప్పల్ : లోక్‌అదాలత్‌లో పాల్గొన్న న్యాయవాదులు, పోలీసులు

చౌటుప్పల్ : లోక్ అదాలత్‌తో కక్షిదారులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని చౌటుప్పల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి మహతీవైష్ణవి అన్నారు. శనివారం కోర్టు ఆవరణలో మెగా లోక్ అదాలత్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా 1403 కేసులను పరిష్కరించారు. అనంతరం న్యాయమూర్తి మాట్లాడుతూ.. 7సంవత్సరాలలోపు శిక్ష విధించే కేసులన్నీ లోక్ అదాలత్‌లో పరిష్కారమవుతాయన్నారు. కార్యక్రమంలో ఏసీపీ పటోళ్ల మధుసూదన్ రెడ్డి, సీఐ మన్మథకుమార్, పీపీ ఎండీ.ఖాజా, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊడుగు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు తాడూరి పరమేష్, కార్యదర్శి జెల్ల రమేష్, సీనియర్ న్యాయవాదులు శ్రీనివాస్, బాల్యం వెంకటాచలపతి, పోలీసులు, కక్షదారులు పాల్గొన్నారు.



రామన్నపేట : లోక్‌అదాలతో మాట్లాడుతున్న జడ్జి ప్రదీప్

రాజీమార్గంతో కేసులను పరిష్కరించుకోవాలి

రామన్నపేట : కక్షిదారులు పట్టింపులకు పోకుండా రాజీమార్గంలో కేసులను పరిష్కరించుకోవాలని రామన్నపేట ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎ.ప్రదీప్, అధనపు కోర్టు జడ్జి ఎస్.చందన అన్నారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన లోక్ అదాలత్‌ను వారు ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో సీఐ ఎస్.వెంకటేశ్వర్లు, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎంఎ మజీద్, ఎస్ఐ పి.మల్లయ్య, పీపీ ఖాజాఅలీ, న్యాయవాదులు జినుకల ప్రభాకర్, లింగయ్య, సత్తయ్య, వెంకట్‌రెడ్డి, యాదయ్య, డేవిడ్, దినేష్, స్వామి, రమేష్, అజీజ్, సూపరింటెండెంట్లు గంగాభవానీ, శివరాజు పాల్గొన్నారు.

ప్లాస్టిక్‌ను నివారించాలి

రామన్నపేట : పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ వాడకాన్ని ప్రజలు పూర్తిగా నివారించాలని రామన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాహత్‌ఖానం అన్నారు. శనివారం నెహ్రూ యువ కేంద్రం సహకారంతో ఎన్ఎస్ఎస్ వలంటీర్లు స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలోని ప్లాస్టిక్ వస్తువులను సేకరించారు. కార్యక్రమంలో యువ కేంద్రం అధికారి ప్రవీణ్‌సింగ్, వైస్ ప్రిన్సిపాల్ పి.వెంకటేశ్వర్‌రావు, కోఆర్డినేటర్లు అనిత, చిన్నబాబు, అధ్యాపకులు నీలిమ, రవీందర్, శ్రీనివాస్, కిషన్, బ్రహ్మం, రత్నమంజుల, సతీష్ పాల్గొన్నారు.

ఉమారాణికి ఘన సన్మానం


ఉమారాణి దంపతులకు జ్ఞాపిక అందించి సన్మానిస్తున్న ఎంపీడీఓ ఇందిర, ఎంఈఓ

మోటకొండూర్ : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న పింగళి ఉమారాణి ఉద్యోగ విరమణ సన్మాన సభ శనివారం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ ఇందిర, ఎంఈఓ కేతిరెడ్డి రఘురాంరెడ్డి పాల్గొని మాట్లాడారు. అనంతరం ఆమెకు పూలమాలతో పాటు జ్ఞాపికను అందించి శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ హెచ్ఎం రాజగోపాల్, మహదేవ్‌రెడ్డి, గుత్త రవీందర్‌రెడ్డి, సోమరాజు, బాలగంగాధర్‌రెడ్డి, భాగ్యలక్ష్మి, బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, మంచాల భవానీ, శ్రావణ్‌కుమార్, రాజశేఖర్‌రెడ్డి, విశ్వరూపం, సుధారాణి తదితరులు ఉన్నారు.

కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఎదగాలి

చౌటుప్పల్ : ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్‌కు దీటుగా ఎదగాలని పద్మశ్రీ అవార్డు గ్రహీత కూరెళ్ల విఠలాచార్య, ప్రముఖకవి అందెశ్రీ, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. శనివారం పట్టణంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయురాలు బండారు సుజాత ఉద్యోగ విరమణ సభ పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు సుజాత-శేఖర్ దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పేద, మధ్య తరగతి విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని విద్యా విధానాలను రూపొందిస్తే బాగుంటుందన్నారు. సుజాత ఉపాధ్యాయురాలు, కవి, రచయిత్రిగా ఎనలేని గుర్తింపు పొందారని గుర్తుచేశారు. హెచ్ఎం కర్నె శివకుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎస్‌సీఈఆర్‌టీ మాజీ డైరెక్టర్ ఆనందకిశోర్, ఎంఈఓ గురువారావు, పాఠశాల కమిటీ చైర్మన్ పాలకూర్ల సత్తమ్మ, ధర్మారపు వెంకటయ్య, మోటె సత్తయ్య, కోమటిరెడ్డి మాధవరెడ్డి, శెట్టి శ్రీను, కూరెళ్ల శ్రీనివాస్, డోకూరి శ్రీనివాస్‌రెడ్డి, రాంబాబు, భాస్కర్, మహేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


సుజాత దంపతులను సన్మానిస్తున్న అందెశ్రీ, కూరెళ్ల విఠలాచార్య, మున్సిపల్ చైర్మన్ రాజు

వేతనాలు విడుదల చేయాలి

భువనగిరిటౌన్ : నాన్ పర్మినెంట్ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని, అదే విధంగా వారిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట నాన్ పర్మినెంట్ కార్మికులు శనివారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడారు. ప్రభుత్వ రంగంలో 25నుంచి 30సంవత్సరాలుగా పనిచేస్తున్నప్పటికీ నేటికీ ప్రభుత్వం రెగ్యులర్ చేయలేదని దీనికి గ్రామ పంచాయితీ కార్మికులు నిదర్శనమన్నారు. వెంటనే ప్రభుత్వ రంగంలో పనిచేస్తున్న వారిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ధర్నాలో పరిశ్రమల కార్మికులు, గ్రామపంచాయతీ, మోడల్‌స్కూల్, మిషన్ భగీరథ, మధ్యాహ్న భోజన కార్మికులు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

భగత్‌సింగ్ జయంతిని అధికారికంగా నిర్వహించాలి



ఆలేరురూరల్ : భగత్‌సింగ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు, విద్యార్థులు


రామన్నపేట : వెల్లంకిలో నివాళులర్పిస్తున్న నాయకులు

భువనగిరిటౌన్ : సెప్టెంబర్ 28న భగత్‌సింగ్ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఏశాల అశోక్ డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ 117వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వస్తుపుల అభిలాష్, ఉప్పుల శాంతికుమార్, సీపీఐ నాయకులు, శ్రీశైలం, లక్ష్మణ్‌నాయక్, మల్లయ్య, యుగంధర్ పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ 117వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు కాముని ప్రవీణ్, చింతకింది మల్లిఖార్జున్, మద్దెల సాయి, గణేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో..

వలిగొండ : మండల కేంద్రంలో అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ఆధ్వర్యంలో శనివారం భగత్‌సింగ్ 117వ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎల్లంకి మహేష్, పోలేపాక యాదయ్య, సాయిని యాదగిరి, సాయికుమార్, నరేష్ పాల్గొన్నారు.

రామన్నపేట : మండలంలోని వెల్లంకి గ్రామంలో శనివారం సీపీఎం నాయకులు భగత్‌సింగ్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆవనగంటి నగేష్, బర్ల బాబురావు, వనం ఉపేందర్, కన్నెబోయిన రాజలింగం, కర్రె సంతోష్‌కుమార్, స్వామి, మల్లేశం, మహేష్, శ్రీశైలం, పాండు, నరేష్, శ్రీను పాల్గొన్నారు.

మహీంద్రా వాహనం ఢీకొని ముగ్గురికి గాయాలు

బీబీనగర్ : ఇంటి ఆవరణలో కూర్చొని మాట్లాడుతుండగా వేగంగా వచ్చి ఓ మహీంద్రా వాహనం ఢీకొట్టడంతో ముగ్గురికి గాయాలయ్యాయి. ఈ ఘటన మండలంలోని చిన్నరావులపల్లిలో శనివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన వడకల ధనుంజయ్య ఇంటి వరండాలో వడకల అశోక్, వడకల జయమ్మ, మంగలి నర్సమ్మ కూర్చొని మాట్లాకుంటున్నారు. ఈ క్రమంలో ఓ మహీంద్రా గూడ్స్ వాహనం అతివేగంగా వచ్చి వారిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురి కాళ్లు, చేతులు విరిగి తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే వారిని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ధనుంజయ్య ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

అందరూ ఆరోగ్య సూత్రాలు పాటించాలి

• జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి యశోద

చౌటుప్పల్ : అందరూ ఆరోగ్య సూత్రాలను పాటించాలని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ యశోద అన్నారు. ప్రపంచ గుండె దినోత్సవాన్ని పురస్కరించుకుని మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గుండె, గుండె సంబంధిత వ్యాధులపై అవగాహన కల్పించారు. ప్రతిరోజు విధిగా వ్యాయామం చేయాలన్నారు. శాఖాహారాన్ని తీసుకోవాలన్నారు. పీచు పదార్థాలను అధికంగా వినియోగించాలని అన్నారు. బీపీ, షుగర్ వ్యాధులు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గుండె ఆరోగ్యంగా ఉండాలంటే దురలవాట్లకు దూరంగా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ సుమన్‌కళ్యాణ్, డాక్టర్ సంపత్, సత్యనారాయణ, ఇస్తారి, వేణుగోపాల్, శశికళ, ఝాన్సీ, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్య నియమాలు పాటించాలి

భూదాన్‌పోచంపల్లి : మారుతున్న యాంత్రిక జీవన విధానంలో ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ ఆరోగ్య నియమాలను పాటించాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ శిల్పిని పేర్కొన్నారు. శనివారం పోచంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. అనంతరం వరల్డ్ హార్ట్ డే సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.. ప్రతి రోజూ నడక, వ్యాయామం చేయాలన్నారు. ధూమపానం, మద్యపానానికి దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో వైద్యాధికారి శ్రీవాణి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మ, ఏఎన్ఎంలు, ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.


ర్యాలీని ప్రారంభిస్తున్న జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి యశోద

క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదం


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ

ఆలేరురూరల్ : క్రీడలు శారీరక, మానసిక ఉల్లాసానికి దోహదం చేస్తాయని జిల్లా విద్యాశాఖ అధికారి కందుల సత్యనారాయణ అన్నారు. శనివారం పట్టణంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల మైదానంలో 68వ పాఠశాల క్రీడల్లో భాగంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా ఫుట్‌బాల్ అండర్-17 బాల, బాలికల పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రతి పాఠశాలలో క్రీడల పీరియడ్ పాటించాలన్నారు. విద్యార్థులు చెడు మార్గాలకు అలవాటు పడకుండా క్రీడలపై ఆశక్తి పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా క్రీడల కార్యదర్శి బెజ్జల బాలకృష్ణ, మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, జి.మధుసూదన్, జోసెఫ్, గోపాల్, రఘువీర, మల్లేష్, వెంకట్‌రెడ్డి, భాస్కర్, వసంత, నాగయ్య, క్రీడాకారులు పాల్గొన్నారు.

ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలి


సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధికారి

గుండాల : ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను చేనేత కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని చేనేత జౌళి శాఖ ఏడీఏ ఎండీ.ఖామిల్ కోరారు. శనివారం మండల కేంద్రంలోని చేనేత సహకార సంఘం చైర్మన్ దుడుక ఉప్పలయ్య అధ్యక్షతన ఆ సంఘం 31వ సాధారణ మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. సంఘంలోని 251మంది సభ్యులకు ప్రభుత్వం మంజూరు చేసిన త్రిఫ్ట ఫండ్ రూ.2.12కోట్లు సభ్యుల ఖాతాల్లో జమ అవుతాయని తెలిపారు. పెండింగ్‌లో ఉన్న జియోట్యాగ్‌లను త్వరలోనే ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. కార్యక్రమంలో డీఈఓ శ్రీనివాస్, క్లస్టర్ చైర్మన్ పాశికంటి లక్ష్మీనర్సయ్య, నాయకులు చిందం ప్రకాష్, కార్యవర్గం చుంచు యాదగిరి, బిట్ల ఉమారాణి, కూరపాటి రవి, ఏలె కృష్ణహరి, సామల ఉప్పలయ్య, చుంచు నర్సమ్మ, సిబ్బంది సత్యనారాయణ, రమేష్, గోపాల్, నర్సయ్య, కార్మికులు పాల్గొన్నారు.

'రేబిస్'పై అవగాహన

ఆలేరురూరల్ : ప్రపంచ రేబిస్ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పట్టణంలోని శ్రీవెంకటేశ్వర డిగ్రీ కళాశాలలోని విద్యార్థులకు శనివారం ఆలేరు వెటర్నరీ డాక్టర్ చైతన్య రేబిస్ వ్యాధిపై అవగాహన కల్పించారు. లిసా అనే వైరస్‌తో రేబిస్ వ్యాధి వస్తుందన్నారు. కార్యక్రమంలో లెక్చరర్లు ప్రభాకర్ చారి, శ్రీశైలంరెడ్డి, బాలలక్ష్మి, పద్మరావు, పాండురంగం, స్వామి, విద్యార్థులు పాల్గొన్నారు.

రాజాపేట : మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో రేబిస్ వ్యాధిపై డాక్టర్ చంద్రారెడ్డి అవగాహన కల్పించారు. వ్యాధి లక్షణాలు, వ్యాప్తి, నివారణ చర్యలు, వ్యాక్సిన్ వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంఈఓ చంద రమేష్, పాఠశాల ఉపాధ్యాయులు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

క్లుప్తంగా

టీకాల కార్యక్రమాన్ని సమర్థంగా నిర్వహించాలి


వివరాలను తెలుసుకుంటున్న జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి రామకృష్ణ

బొమ్మలరామారం : వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని సమర్థంగా నిర్వహించాలని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ రామకృష్ణ సూచించారు. శనివారం మండలంలోని పల్లిగుండ్లతండాలో చేపట్టిన వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని ఆయన తనిఖీ చేసి మాట్లాడారు. అనంతరం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి వ్యాక్సిన్ల స్టాక్ రిజిస్టర్‌ను పరిశీలించారు. ఆయన వెంట మండల వైద్యాధికారి సుమలత, డాక్టర్ శ్రావణి, పర్యవేక్షకులు జనార్దన్, సుమతి, వైద్యసిబ్బంది కృష్ణ, ప్రవీణ్, నూర్జహాన్, జయ, హరిత, ఆశవర్కర్లు ఉన్నారు.

హక్కుల కోసం మహిళలు ఉద్యమించాలి



సమావేశంలో మాట్లాడుతున్న అనురాధ

రాజాపేట : హక్కుల కోసం మహిళలు ఉద్యమించాలని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఐద్వా ఆధ్వర్యంలో బీడీ కార్మికుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. మహిళల కోసం అనేక రకాల చట్టాలు ఉన్నా లైంగిక వేధింపులు, దాడులు, దౌర్జన్యాలు, హత్యలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయన్నారు. సమావేశంలో రాధమ్మ, మాధవి, శోభ, రత్నమ్మ, యాదమ్మ, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ మండల అధ్యక్షుడిగా పాండురంగం



యాదగిరిగుట్ట : పట్టణంలో పీఆర్ టీయూ మండల కమిటీ సమావేశాన్ని శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘం నూతన యాదగిరిగుట్ట మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా గడ్డమీది పాండురంగంగౌడ్, ప్రధాన కార్యదర్శిగా మంగు భాస్కర్, అసోసియేట్ అధ్యక్షుడిగా కోమటి సతీష్, మహిళా ఉపాధ్యక్షురాలుగా దూలిపాల శోభారాణి, కార్యదర్శిగా గోవిందరావు, మహిళా కార్యదర్శిగా నాగలక్ష్మిని ఎన్నుకున్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జాలిగామ రామ్మోహన్‌రావు, వెంకటయ్య, రాష్ట్ర, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

షూ, బెల్ట్‌ల పంపిణీ


షూ, బెల్ట్‌లను పంపిణీ చేస్తున్న కోట మల్లారెడ్డి

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని కనుముకుల గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు శనివారం శ్రీపద్మావతి సమేత వేంకటేశ్వరస్వామి దేవాలయ చైర్మన్ కోట మల్లారెడ్డి-పుష్పలత దంపతుల ఆర్థిక సౌజన్యంతో ఉచితంగా షూ, బెల్ట్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోట అంజిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ పాక నర్సింహ, చుక్క శంకర్, చుక్క ఇస్తారి, హెచ్ఎం కళావతి, ఉపాధ్యాయులు లీలావతి, ఎస్ఎంసీ చైర్మన్ కోట లత తదితరులు పాల్గొన్నారు.

క్రీడా దుస్తుల అందజేత


యూనిఫాం అందజేస్తున్న సురేష్‌రెడ్డి

యాదగిరిగుట్ట రూరల్ : మండలంలోని మాసాయిపేట గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు శ్రీలోగిల్లు చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు వంటేరు సురేష్‌రెడ్డి శనివారం స్పోర్ట్స్ యూనిఫాం అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం మల్లిఖార్జున్, బండ సిద్దులు, మధు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అఖిలపక్ష కమిటీతోనే ధాన్యం కొనుగోళ్లు

చౌటుప్పల్ : గ్రామాలలో వరిధాన్యం కొనుగోళ్లకు సంబంధించి అఖిలపక్ష కమిటీ ఏర్పాటు చేస్తామని, ఆ కమిటీ ద్వారానే కొనుగోళ్లు నిర్వహించేందుకు పీఏసీఎస్ సర్వసభ్య సమావేశం ఏకగ్రీవంగా తీర్మానం చేసినట్లు సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి తెలిపారు. శనివారం స్థానిక పీఏసీఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సంఘం సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో వైస్‌చైర్మన్, సీఈఓ, డైరెక్టర్లు ఉన్నారు.

క్రీడల్లో గురుకుల విద్యార్థుల ప్రతిభ

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని దేశ్‌ముఖి మహాత్మా జ్యోతిబాపూలే, మలక్‌పేట, కార్వాన్ బాలుర పాఠశాల విద్యార్థులకు ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన స్కూల్ గేమ్ ఫెడరేషన్ పోటీల్లో పాల్గొని ఉత్తమ ప్రతిభ కనబర్చినట్లు పాఠశాల ప్రిన్సిపల్ కె.వెంకట్రావ్ శనివారం తెలిపారు. ఈనెల 25నుంచి 27వరకు నిర్వహించిన పోటీల్లో అండర్-17 విభాగంలో కబడ్డీ, ఖోఖోలో ప్రథమ, ద్వితీయ స్థానం, అండర్ -14 విభాగంలో ఖోఖో, కబడ్డీలో ప్రథమ, ద్వితీయ స్థానాలలో నిలిచారన్నారు. అలాగే అథ్లెటిక్స్‌లో డిస్క్‌త్రోలో మణికంఠ, 3కేఎం రన్నింగ్ పోటీల్లో ప్రవీణ్, గణేశ్ రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని తెలిపారు. అదేవిధంగా హేమంత్, హరీష్, రామకృష్ణ, శ్రీకాంత్, హరికృష్ణ, నవీన్, జయరాం జిల్లా స్థాయికి ఎంపికయ్యారని తెలిపారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో ఏటీపీ టి.శ్వేత, లక్ష్మి, పీఈటీలు సతీష్, హేమంత్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

బీబీనగర్ : మండలంలోని భట్టుగూడెం జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం నిర్వహించిన 68వ మండల స్థాయి క్రీడా పోటీల్లో మహాత్మా జ్యోతిబాపూలే బీబీనగర్, వలిగొండ పాఠశాలకు చెందిన బాలికలు ప్రతిభ కనబర్చారు. అండర్-17 విభాగంలో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్ పోటీలతో పాటు అండర్-14 విభాగంలో వాలీబాల్, ఖోఖో పోటీలలో ప్రథమ స్థానాలలో నిలిచినట్లు ప్రిన్సిపల్ మాధవి, పీఈటీ స్వాతి తెలిపారు.

సంక్షిప్త సమాచారం

నిరంజన్‌కు మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి పరామర్శ

చౌటుప్పల్ రూరల్ : మండలంలోని దండుమల్కాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గిర్కటి నిరంజన్ తండ్రి విశ్రాంత ఉపాధ్యాయుడు గిర్కటి సత్తయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి శనివారం గ్రామంలో నిరంజన్‌ను పరామర్శించారు.

కరపత్రాల కలకలం

గుండాల : మోత్కూరు మార్కెట్ కమిటీ చైర్మన్ పదవిని గుండాల మండల మాజీ ఎంపీపీ నూనెముంతల విమల వెంకటేశ్వర్లుకు ఇవ్వొద్దని గుర్తుతెలియని వ్యక్తులు కాంగ్రెస్ చేతి గుర్తుతో ముద్రించిన కరపత్రాలను మండలంలోని పలు గ్రామాల్లో శనివారం వదిలేశారు. నిజమైన కాంగ్రెస్ కార్యకర్తలారా పార్టీలు మారిన నాయకులకు పూలమాలలు, శాలువాలు కప్పి పదవులు ఇస్తారని, క్రమశిక్షణ కలిగి, పార్టీ జెండాలు మోసిన కార్యకర్తలకు పదవులు ఇవ్వకుండా కొంత మంది చూస్తున్నారని కరపత్రంలో ప్రచురించారు.

బెల్టు దుకాణాలు తొలగించాలని వినతి

యాదగిరిగుట్ట : మున్సిపాలిటీలోని 4వ వార్డులో గల గాంధీనగర్ నుంచి నల్లపోచమ్మ వాడలో ఉన్న బెల్టు దుకాణాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కౌన్సిలర్ సీస విజయలక్ష్మీకృష్ణగౌడ్ ఆధ్వర్యంలో శనివారం ఎక్సైజ్ సీఐ దీపికకు కాలనీవాసులు వినతిపత్రం అందజేశారు.

ఉచిత కంటి వైద్యశిబిరం

భువనగిరి : పట్టణంలోని గిరిజన ఆశ్రమంలో గిరిజన సంక్షేమ శాఖ, రెడ్ క్రాస్ సొసైటీ, రోటరీక్లబ్ ఆఫ్ సెంట్రల్ భువనగిరి సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు.కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ అధికారి టి.నాగిరెడ్డి, రెడ్ క్రాస్ సొసైటీ వైస్‌చైర్మన్ దిడ్డి బాలాజీ, డైరెక్టర్ డాక్టర్ జయశ్రీ, రాంబాయి, సిరాజోద్దీన్, పాఠశాల హెచ్ఎం నారాయణరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

వేతనాలు చెల్లించాలని కార్మికుల ఆందోళన

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రమైన మేజర్ గ్రామపంచాయతీలో పనిచేస్తున్న కార్మికులకు జీతాలు ఇవ్వకుండా పంచాయతీ కార్యదర్శి ఆనంద్‌కుమార్ ఇబ్బందులు పెడుతున్నారని మాజీ జెడ్పీటీసీ కొడిత్యాల నరేందర్ గుప్తా ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఎదుట శనివారం ఆందోళన చేపట్టారు. దీంతో మాజీ జెడ్పీటీసీ నరేందర్ గుప్తా కార్యదర్శిని ప్రశ్నించడంతో జీతాలు పెండింగ్‌లో ఉంది వాస్తవమేనని, ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. కార్యక్రమంలో కార్మికులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

భువనగిరి : ప్రధాని నరేంద్రమోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని పట్టణంలోని జీనియస్ హైస్కూల్‌లో బీజేపీ యువ మోర్చా ఆధ్వర్యంలో శనివారం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మురళీధర్‌రెడ్డి మాట్లాడారు. అనంతరం బహుమతులు అందజేశారు.